www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | ఆదివారం 16,ఆగస్టు, 2026

- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క సందేశం

# పారదర్శకంగా ప్రజాపాలన









భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు పాత్రికేయులకు నా హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. సుదీర్ఘ పోరాటాలు, ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలతో బ్రిటిష్ సామ్రాజ్య పాలన అంతమై భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఈ శుభాతరుణాన దేశభక్తుల త్యాగనిరతిని, ధైర్యశక్తి, సామర్థ్యాలను స్మరించుకుంటూ ఆ మహానుభావుల కలలుగన్న భారతావనిని నిర్మించటానికి మనమందరము పునరంకితమవుదాం. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు కీలక కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు క్యూ ఆర్ కోడ్ తో కలిగియున్న వాటిని ఈ రోజు నుండే పంపిణీకి శ్రీకారం చుడుతున్నాం. లబ్దిదారులకు ఆహార భద్రతను మరింత పటిష్టం చేస్తున్నాం. అదేవిధంగా చేయూత పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు విస్తరిస్తున్నాం. ఆగస్టు 16వ తేదీన మన ములుగు జిల్లా మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతల సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేసి, రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా తలసేమియా, సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వారికి కూడా పింఛన్ ప్రయోజనం కల్పిస్తూ ఆర్థిక భరోసా అందిస్తున్నాము. ఈ క్రమంలో ప్రజా ప్రభుత్వ పాలనలో సమాజంలోని అన్ని వర్గాలకు పారదర్శకత పాలన, స్వేచ్ఛ సామాజిక న్యాయం సమాన అవకాశాలు కల్పించాలని, ధృడ సంకల్పంతో ముందుకు సాగుతుంది. ఈ సంధర్భంగా ప్రజాప్రభుత్వం ద్వారా ములుగు జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్లుప్తంగా మీ ముందుంచుతున్నాను.

### మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం:

తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన. పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు అందులో భాగంగానే జిల్లాలో ఇప్పటి వరకు 2 కోట్ల 6 లక్షల 45 వేల పైగా మంది మహిళలకు 147 కోట్ల 61 లక్షల పైగా రూపాయలను ఖర్చు చేయడం జరిగినది.

### 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం:

నిరంతరం పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరలతో మహిళలు ఆర్థిక భారంతో చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమస్యను శాశ్వతంగా తొలగించేందుకు ప్రజా ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించింది. మన జిల్లాలో 50 వేల 136 కుటుంబాలకు, 3 లక్షల 17 వేల 469 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసి, 9 కోట్ల 14 లక్షల 63 వేల రూపాయల సబ్సిడీ సొమ్మును జమచేశాం.

### గృహజ్యోతి పథకం:

రాష్ట్రంలోని పేదలకు, వెనుకబడిన వర్గాల ప్రజల గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో ఈ పథకం కింద 46 వేల 357 జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు 34 కోట్ల 7 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

### విద్యుత్ శాఖ :

జిల్లాలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా కొనసాగుతోంది. విద్యుత్ మౌలిక వసతుల బలోపేతంలో భాగంగా 35 నూతన 33/11 కేవీ సబ్జెస్టేషన్లకు అనుమతులు లభించగా, 12 సబ్జెస్టేషన్లకు 41 కోట్ల 88 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది.

### ఇందిరమ్మ ఇండ్లు :

“గుడిసె లేని తెలంగాణ” లక్ష్యంతో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా గృహాలను నిర్మించి భద్రతపరమైన జీవనానికి భరోసా కల్పిస్తోంది. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి గౌరవం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు కేటాయించిన 5 వేల 194 గృహాలకు, 4 వేల 956 గృహాలకు మార్కింగ్ పూర్తి చేశాం. 1636 గృహాల నిర్మాణం పూర్తికాగా, 1600 కుటుంబాలు గృహ ప్రవేశాలు చేసి సొంతింటి కలను నెరవేర్చుకున్నారు. ఈ సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల గృహాలను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### వైద్య,ఆరోగ్య శాఖ :

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో, ములుగు ఏరియా సామాజిక ఆసుపత్రిలో ఒక కోటి వ్యయంతో ల్యాప్రోస్కోపి, జ-=ా=వీ వంటి ఆధునాతన వైద్య పరికరాల సదుపాయాలతో, ఖణ×ణ కేంద్రంతో పాటు 20లక్షల నిధులతో ఆర్థో, గైనిక్, జనరల్ సర్జరీ, జుచీ విభాగాలకు సంబంధించిన నాలుగు ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఏటూరునాగారంలో 100 పడకల ఆసుపత్రిలో సేవలు అందిస్తుండగా, కొత్తగా మరో 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతోంది. అత్యవసర వైద్య సేవలు, డయాలసిస్, ప్రత్యేక వైద్య చికిత్సలతో పాటు నవజాత శిశు సంరక్షణ, పోషకాహార పునరావాస సేవలను అందిస్తున్నాం. రూ.23 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభానికి సిద్ధంగా ఉండగా, 2 కోట్ల 50 లక్షల విలువైన వైద్య పరికరాలతో త్వరలో డయాలిసిస్, కంటి శస్త్రచికిత్స సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాము. జిల్లాలో 73 వేల 444 మంది చిన్నారులకు పోలియో చుక్కలు, జాతీయ టీకాల కార్యక్రమం కింద గర్భిణులు, చిన్నారులకు వంద శాతం టీకాలు ఇవ్వడం జరిగినది. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 73 వేల 416 మందికి, 12 లక్షల 14 వేల 846 టెస్టులు చేయడం జరిగినది.

### మహిళా, శిశుసంక్షేమ శాఖ :

“అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తొలి మెట్టు’ అనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం వాటి బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. చిన్నారులకు పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యతో

పాటు గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లాలో ఖాళీగా ఉన్న 95 అంగన్వాడీ టీచర్లు, 329 ఆయాల ఉద్యోగాల భర్తీకి నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 8 వేల 118 మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వీ+చీ=జు+టా నిధుల క్రింద 25 అంగన్వాడీ భవనాలు మంజూరు చేయడం జరిగినది. మిషన్ వాత్సల్య పథకం ద్వారా జిల్లాలోని బాల బాలికల సంరక్షణ కోసం 171 గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహిస్తూ, స్పాన్సర్షిప్ పథకం ద్వార 71 మంది పిల్లలకు ప్రతి నెల 4,000 అందిస్తున్నాం. జిల్లాలోని దివ్యాంగులకు14 మందికి స్కూటీలు, 7 ల్యాప్ టాప్ లు స్మార్ట్ఫోన్లు, ట్యాబ్ల పంపిణీ చేశాం.

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ:

జిల్లాలో చేయూత పెన్షన్ పథకం ద్వారా 37 వేల 353 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 7 లక్షల రూపాయలను ప్రతి నెల పెన్షన్ చెల్లించడం జరుగుతుంది. జిల్లాలో 9 మండల సమాఖ్యలు, 341 గ్రామ సంఘాలు, 7 వేల 314 స్వయం సహాయక సంఘాలలో 69 వేల 563 మంది మహిళా సభ్యులుగా ఉన్నారు. 2026-27 సంవత్సరానికి బ్యాంకు లింకేజీ కింద 984 సంఘాలకు 79 కోట్ల 58 లక్షల రుణాలను, స్త్రీనిధి ద్వారా 90 సంఘాలకు 3 కోట్ల 76 లక్షల రుణాలను అందించాం. ఇందిరమ్మ గృహ పథకం కింద 2189 మంది మహిళసభ్యులకు 22 కోట్ల 87 లక్షల రుణాలు పంపిణీ చేయడం జరిగింది. చేయూత పింఛన్ల కింద జిల్లాలో 37 వేల 353 మందికి వివిధ విభాగాల్లో ప్రతి నెలా పింఛన్లు అందచేస్తున్నాం. 82 వేల 869 ఇందిరమ్మ చీరలను మహిళసభ్యులకు పంపిణీ చేశాం. జిల్లాలోని 171 గ్రామాల్లోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయబడుతున్నది. జిల్లాలో 82 వేల 29 కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ చేయగా, ఒక లక్ష 69 వేల 585 మంది కూలీలు ఉన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 33 వేల 50 కుటుంబాలకు చెందిన 52 వేల 626 మంది కూలీలకు 10.79 లక్షల పనిదినాలు కల్పించి, ఇందుకోసం 29 కోట్ల 19 లక్షలను కూలీల వేతనాలు చెల్లించి, 7 కోట్ల 8 లక్షలను మెటీరియల్ వ్యయంగా ఖర్చు చేయడం జరిగింది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద జిల్లాలో 35 వేల 356 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాదించడం జరిగింది.

### నీటి పారుదల శాఖ:

జిల్లాలో ఒక లక్ష 12 వేల 468 ఎకరాల ఆయకట్టులో భారీ, మధ్య, చిన్న నీటి వనరుల ప్రాజెక్టులు కలవు. యాసంగి పంట సాగుకు 53 వేల 711 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేయడం జరిగింది. పోట్లపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టుటకు 143 కోట్ల 40 లక్షలను మంజూరు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా 7 వేల 556 ఎకరాల ఆయకట్టు అందించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2027 గోదావరి పుష్కరాల సంధర్భంగా 8 కోట్ల నిధులతో మంగపేట పుష్కర ఘాట్ నిర్మాణం చేయడం జరుగుతుంది.

### మిషన్ భగీరథ :

బల్క్ సరఫరా త్రాగునీటి కోసం ఐదు ట్రిట్మెంట్ ప్లాంట్లు, పాలంపేట, రొహిర్, కమలాపూర్, పూసూరు, పాలేరు నుండి 981 కిలోమీటర్ల పైపైన్ పూర్తి చేసి 485 ఆవాసాలకు త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుంది. జిల్లాలో 587 ూనూ=లు, 1252.74 కిలోమీటర్ల పైపైన్ పూర్తి చేసి, 83 వేల 956 గృహాలకు నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి అన్నీ అవాసలకు మిషన్ భగీరథ సురక్షిత మంచి నీరు అందిస్తున్నాం.

### వ్యవసాయ శాఖ:

ఏ పనైనా ఆగవచ్చు కానీ వ్యవసాయం ఆగదు అన్న మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి మాటలను ప్రజా ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది. రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైతులకు పెట్టుబడి సాయం నుంచి పంటకు గిట్టుబాటు ధర వరకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు భవిష్యత్తులో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో, రైతులు ఇప్పటి నుంచే నీటి పొదుపు, పంటల వైవిధ్యం, వర్షాధార పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వాతావరణ మార్పులకు అనుగుణంగా సాంప్రదాయ పంటలను పునరుద్ధరించడంతో పాటు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం, భవిష్యత్తుకు భరోసా కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతు అవగాహన కార్యక్రమాలు, రైతు సదస్సులు నిర్వహిస్తూ, సాంప్రదాయ పంటల సాగు, పంటల వైవిధ్యం, నీటి సమర్థ వినియోగం, వర్షపు నీటి సంరక్షణపై రైతులను చైతన్యపరుస్తున్నాం. రైతు భరోసా పథకం ద్వారా యాసంగిలో 88 వేల 138 మంది రైతులకు 106 కోట్ల 8లక్షల రూపాయలను, వానాకాలానికి 80 వేల 828 మంది రైతులకు 100 కోట్ల 30లక్షల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం.

### ఉద్యానవన శాఖ:

ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులకు ప్రతి ఎకరానికి దాదాపు లక్షా యాభై వేల రూపాయల వరకు నికర ఆదాయం వస్తుందనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై ఉద్యానవన శాఖ భారీ సబ్సిడీ అందిస్తున్నది. సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం ద్వారా ఒక కోటి 23 లక్షల 43 వేల నిధులతో 1069.15 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం. రక్షిత సాగు, ఉద్యాన యాంత్రీకరణకు చర్యలు చేపట్టాం. తెలంగాణ సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా 32 మంది లబ్దిదారులకు 86.75 ఎకరాల్లో 14 లక్షల 62 వేల సబ్సిడీ తో బిందు తుంపర్ల సేద్య పరికరాలను సరఫ చేశాం. సమీకృత జాతీయ నూనె గింజల, ఆయిల్పామ్ పథకం ద్వారా ఈ సంవత్సరం 289 మంది రైతులకు 904 ఎకరాల్లో ఆయిల్పామ్ సాగుక అనుమతులు ఇచ్చాం.

### పశువైద్య, పశుసంవర్ధక శాఖ:

జిల్లాలో ఒక లక్ష 5 వేల 789 పశువులకు వైద్య చికిత్సలు అందించడంతో పాటు 85 వేల 790 పశువులకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. పాడి పశువులకు 2 లక్షల 30 వేల పైగా గాలి కుంటూ, లంపి, గురక, జబ్బ వాపు టీకాలు వేయించడం జరిగింది. పశు పోషకులకు 75 శాతం సబ్సిడీపై 6.2 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలనుపంపిణీ చేశాం.

### పౌర సరఫరాల శాఖ :

రేషన్ కార్డులు కలిగిన 2 లక్షల 94 వేల 897 మంది నిరుపేద వర్గాల కుటుంబాలకు 1933 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు యాసంగి సీజన్ పంటలకు కనీస మద్దతు ధర పై ఒక లక్ష 11 వేల 766 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో 600 కోట్ల 48 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది. సన్న ధాన్యానికి 41 కోట్ల 94 లక్షల రూపాయలను బోనస్ చెల్లించాం.

### జిల్లా పంచాయతీ శాఖ:

జిల్లాలో 171 గ్రామ పంచాయతీలు, 1556 వార్డులు ఉన్నాయి. 146 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి 146 మంది సర్పంచులు, 1290 మంది వార్డు సభ్యులు ఎన్నికయ్యారు. మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు విధులు నిర్వహిస్తున్నారు.

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద 22 కోట్ల 26 లక్షల నిధులను విడుదల చేశాం.

### పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ:

జిల్లాలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రహదారులు, ప్రభుత్వ భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి విస్తృతంగా పనులు చేపడుతున్నాం. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్లో 54 కోట్ల 44 లక్షలతో, 31.98 కిలోమీటర్ల మేర 8 రహదారి పనులకు టెండర్లు పూర్తి చేశాం. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని పూర్తి చేశాం. జ.=.=. గ్రాంటు కింద 111 కోట్ల 4 లక్షలతో 111 రోడ్డు పనులను మంజూరు చేశాం, ములుగు గ్రామ పంచాయతీ పరిధి లో 36 కోట్ల 50 లక్షలు మంజూరు చేయగా, ఇంటర్నల్ జజ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ తో డబల్ లేన్ 06 రోడ్డు పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. జ.=.= (ాజూ) గ్రాంటు కింద 36 కోట్ల 36 లక్షలతో 770 ఇంటర్నల్ జజ రోడ్డు పనులు మంజూరు చేయగా, అందులో 462 పనులు పూర్తి కాగా, మిగతా పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. ూ ాణఖీ గ్రాంటు కింద 28. కోట్ల 70లక్షల తో 06 రోడ్డు పనులు మంజూరు చేశాం. ాజ ాణఖీ పథకం కింద 10 కోట్ల 34 లక్షల అంచనా నిధులతో 209 రోడ్లు మంజూరు చేయగా, అందులో 30 రోడ్లు పూర్తిచేయబడి 103 రోడ్లు ప్రగతిలో ఉన్నవి. 3 కోట్లతో ములుగు, ఏటూర్ నగరం మండల హెడ్ క్వార్టర్లలో ముస్లిం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. 7 కోట్ల 50 లక్షల తో ఐదు ఫ్రూణూ ఆఫీసు భవనాలు, ఒక కోటి 80 లక్షల తో రెండు్రా= ాబఎ ణఅజఅంఅశీఅ ఆఫీసు భవనాలు, 4 కోట్లతో్రా= ాజు ఆఫీసు భవనం మంజూరు చేశాం.

### రహదారులు, భవనముల శాఖ :

జిల్లాలో ూణఖీ, =ణఖీ తదితర పథకాల ద్వారా 95 పనులకు గాను 739 కోట్ల 53 లక్షల నిధులు మంజూరు చేశాం. 40 పనులు పూర్తి అయినవి. మిగతా పనులు పురోగతిలో ఉన్నవి. 63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయ భవనం (కలెక్టరేట్), రెసిడెన్షియల్ క్వార్టర్స్ రేపు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలుపుటకు సంతోషిస్తున్నాను.

### పాఠశాల విద్యాశాఖ :

జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీలలో 18 వేల 261 మంది విద్యార్థులకు విద్యనభ్యసిస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే 512 మంది విద్యార్థులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా అదనంగా పాఠశాలల్లో చేరారు. విద్యార్థులకు ఒక లక్ష 60 వేల పాఠ్యపుస్తకాలు, ఒక లక్ష 43 వేల నోట్బుక్స్, 29 వేల 121 వర్క్ బుక్స్ పంపిణీ చేయగా, 17వేల 454 మంది విద్యార్థులకు యూనిఫాంలు, బూట్లు, సాక్స్, బెల్ట్ లు అందచేయడం జరుగుతుంది. జిల్లాలోని 30 పాఠశాలలకు 96 కంప్యూటర్లు, ఫర్నిచర్ అందించాం. 421 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ద్వారా 16 వేల 237 మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం.

### ఇంటర్మీడియట్ విద్య :

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 87 లక్షలతో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, డిజిటల్ బోధన, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర

మౌలిక వసతులను మెరుగుపరుస్తూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు షెడ్యూల్ ప్రకారం తరగతులు నిర్వహిస్తూ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్లేస్మెంట్ సెల్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి.

### మత్స్య శాఖ :

జిల్లాలోని 69 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 4927 సభ్యులకు, వంద శాతం రాయితీ పై చేప, రొయ్య పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుంది. 2026-27 సంవత్సరానికి కోటి 50 లక్షల చేప పిల్లల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

### జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ :

దళిత కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మినీ డెయిరీ పైలట్ ప్రాజెక్టు కింద 8 కోట్ల 16 లక్షల నిధులు మంజూరుకాగా, 7 కోట్ల 3లక్షలతో పాడి గేదెలను పంపిణీ చేయడంతో పాటు, మరో 100 యూనిట్లకు 200 పాడి గేదెల పంపిణీని త్వరలో చేయనున్నాం.

### పర్యాటక శాఖ :

ప్రకృతి అందాలు, చారిత్రక, ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన ములుగు జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క-సారలమ్మ క్షేత్రం, లక్నవరం సరస్సు, బొగత జలపాతం వంటి 11ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తోంది. ఈ క్రమంలో జాకారం గ్రామంలో ఉన్న చారిత్రక శివ ఆలయ అభివృద్ధి పనులు, దేవుని గుట్ట, లోకం చెరువులలో మౌలిక సదుపాయాలను కల్పించుట కొరకు ప్రాణాళికలు రూపొందించుట జరుగుతుంది.

### సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ):

జిల్లాలో గిరిజన సంక్షేమం, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విస్తృతంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ట్రైకార్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 2491 మంది గిరిజన లబ్ధిదారులకు 27 కోట్ల 17 లక్షల లక్ష్యంతో వివిధ స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయనున్నాం. గిరి వికాసం పథకం కింద 525 మంది గిరిజన రైతులకు సౌర పంపుసెట్ల ద్వారా నీటిపారుదల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాం. శిక్షణ కేంద్రాల ద్వారా 2300 మంది గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తున్నాం. 2025-26 విద్యా సంవత్సరంలో గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో 16 కోట్ల 70 లక్షల తో 18 పనులు, మరమ్మతుల కింద 8 కోట్ల 71లక్షలతో 43 పనులు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయి.

పురపాలక సంఘం :

ములుగు మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నాం. సుమారు 15 కోట్ల నిధులతో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టబడుతున్నాయి.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క సందేశం














**మొదటి పేజీ తరువాయి**

ఇంటింటి చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఆదునిక మున్సిపల్ శానిటేషన్ వాహనాల కొనుగోలుకు ఒక కోటి 25లక్షల నిధులను మంజూరు చేశాం. మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద 48 మహిళా సంఘాలకు 4 కోట్ల 45 లక్షల రుణాలు అందించగా మహిళలు స్వయం ఉపాది అవకాశాలను సృష్టించుకొని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

**అటవీ శాఖ :**

పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించింది. జిల్లాలో ఈ సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమం క్రింద ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 23 లక్షల 64 వేల మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాం. అడవి సంరక్షణలో భాగంగా జిల్లాలో అటవీ పరిరక్షణ చర్యలు చేపడుతూ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఎకో-టూరిజం అభివృద్ధి వంటి కార్యక్రమాలను అటవీ శాఖ సమర్థవంతంగా అమలు చేస్తోంది.

**పోలీస్ శాఖ :**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, మహిళలు-చిన్నారుల రక్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా పోలీస్ శాఖ విస్తృత కార్యక్రమాలు చేపడుతోంది. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. పోలీస్ ఉద్యోగాల సాధనకు 173 మంది అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్, వసతి కల్పిస్తున్నాం. 'ఆపరేషన్ ముస్కాన్-2026' ద్వారా 138 మంది చిన్నారులను రక్షించి, బాల కార్మికులు, తప్పిపోయిన, ఆశ్రయం లేని చిన్నారులకు రక్షణ, పునరావాసం కల్పించాం. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలతో మమేకమై సేవలందిస్తూ, ములుగు జిల్లాను మరింత సురక్షితమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది.

జిల్లాలోని వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నాం. నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంతో పాటు వాటి విజయవంతానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తున్న జిల్లా అధికారులందరికీ, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. దేశ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మీఅందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.

**శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,**
**గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యులు.**

# మువ్వన్నెల రెపరెపలు... అంబరానంటిన సంబరాలు
















































# వనవాసీ సేవలకు శోభారాణి అండ.. విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్ల వితరణ

### వనవాసీ విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా మాజీ సర్పంచ్???
### రెండు సీలింగ్ ఫ్యాన్లు అందజేత..
### దేశభక్తి, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపు??
### విద్యే జీవితాన్ని మార్చే ఆయుధం..అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన??





**చర్ల, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్):**
వనవాసీ విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం వనవాసీ కళ్యాణ పరిషత్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పూజారికాంకేర్ మాజీ సర్పంచ్ మజ్జా శోభారాణి అన్నారు. చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

విద్యార్థుల అవసరాలను గుర్తించిన శోభారాణి తన వంతు సహకారంగా రెండు సీలింగ్ ఫ్యాన్లను వితరణగా అందజేశారు. అనంతరం కొమరం భీం విద్యార్థి నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.

వనవాసీ విద్యార్థుల భవిష్యత్తుకు చేయూత

వనవాసీ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా విద్యార్థి నిలయాలను ఏర్పాటు చేసి వనవాసీ కళ్యాణ పరిషత్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని శోభారాణి పేర్కొన్నారు. ఈ సేవలకు ఆకర్షితురాలైన తాను గత మూడేళ్లుగా విద్యార్థులకు అవసరమైన వస్తువులను తన వంతు బాధ్యతగా అందిస్తూ సహకరిస్తున్నట్లు తెలిపారు.

కష్టాలను అధిగమించి లక్ష్యాన్ని చేరాలి

విద్యార్థులు కష్టాలను ఎదుర్కొని వెనుకడుగు వేయకుండా లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని శోభారాణి పిలుపునిచ్చారు. దేశభక్తి, క్రమశిక్షణను జీవితంలో భాగంగా చేసుకుని పట్టుదలతో విద్యనభ్యసించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు సమాజానికి, దేశానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

విద్యే భవిష్యత్తును మార్చే శక్తి

విద్య ఒక్కటే భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని శోభారాణి అన్నారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగితే విజయం తప్పక సాధ్యమవుతుందని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, జిల్లా సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, శబరి బాలికా నిలయం కార్యదర్శి బందా స్వరూపరాణి, కొమరం భీం సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, శబరి బాలికా నిలయం ప్రముఖ్ వరలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలకు ఘన సన్మానం

### చెల్లాయి పాపకు ఆత్మీయ సత్కారం
### సేవలను కొనియాడిన తెల్లం సీతమ్మ





**భద్రాద్రి న్యూస్ దుమ్ముగూడెం:**
నరసాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త మారేడుబాక గ్రామ అంగన్వాడి కేంద్రంలో టీచర్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన కిలిమి చెల్లాయి పాపకు అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ హాజరై, అంగన్వాడి టీచర్లతో కలిసి చెల్లాయి పాపను సన్మానించారు.

ఈ సందర్భంగా తెల్లం సీతమ్మ మాట్లాడుతూ.. గిరిజన గ్రామమైన కొత్త మారేడుబాకలో అంగన్వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తూ ఎంతోమంది చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించిన చెల్లాయి పాప సేవలు అభినందనీయమన్నారు. తోటి టీచర్లకు సైతం తన అనుభవంతో సలహాలు, సూచనలు అందిస్తూ విధులు నిర్వహించారని కొనియాడారు.

చిన్నారుల సంరక్షణలో అంగన్వాడీల కీలక పాత్ర

చిన్నారుల సంరక్షణ, విద్యాబోధనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అంగన్వాడి టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని తెల్లం సీతమ్మ అన్నారు. ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదని, ఇకపై చెల్లాయి పాప ఆరోగ్యంగా, ఆనందంగా తన కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు.

అనంతరం భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మను కూడా అంగన్వాడి టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్త్ సిబ్బంది, కొత్త దంతెనం సర్పంచ్ పొడియం సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి సూర్య చంద్రరావు, వీరమాచినేని సునీల్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శులు మోతుకూరి శ్రీకాంత్, కనుకు ముత్తయ్య, నాయకులు గోపాలకృష్ణ, అంజిబాబు, చైతన్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లమోతు సురేష్

**హైదరాబాద్/బూర్గంపాడు, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్) :**
తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం జనరల్ సెక్రటరీగా నల్లమోతు సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర చైర్మన్ కె. కుమారస్వామి ఈ నెల 13న అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

తనపై విశ్వాసం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యత అప్పగించిన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, చైర్మన్, కార్యవర్గ సభ్యులకు నల్లమోతు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం తాను చేసిన కృషిని గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు.

ఆశయాలే మార్గదర్శకాలు

ఈ సందర్భంగా నల్లమోతు సురేష్ మాట్లాడుతూ... "నాపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయను. తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలను, జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారుల త్యాగాలను మరచిపోకుండా వారి ఆశయాల సాధనకు నా వంతు కృషి చేస్తాను. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఉద్యమ స్ఫూర్తిని కాపాడుతూ వేదికను మరింత బలోపేతం చేస్తాను" అని అన్నారు. ఉద్యమకారుల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కులు, సంక్షేమం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరంతరం పోరాడుతామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఉద్యమకారుల త్యాగాలను యువతకు పరిచయం చేస్తూ వారిలో సామాజిక బాధ్యత, ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు.

సాంస్కృతిక ఉద్యమానికి కొత్త ఊపిరి



తెలంగాణ రాష్ట్ర సాధనలో సంస్కృతి, కళలు, పాటలు, జానపద కళాకారులు కీలక పాత్ర పోషించారని సురేష్ పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల గౌరవం, వారి కుటుంబాల సంక్షేమం, యువతలో తెలంగాణ ఉద్యమ చైతన్యం పెంపొందించడం తన ప్రాధాన్యతలుగా పేర్కొన్నారు. "ఉద్యమమే మా శక్తి... హక్కుల సాధనే మా లక్ష్యం. పదవి కోసం కాదు.. బాధ్యత కోసం పనిచేస్తా. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి గొంతుకగా నిలుస్తా" అని నల్లమోతు సురేష్ స్పష్టం చేశారు.

సురేష్‌కు రాష్ట్రస్థాయి బాధ్యత లభించడంపై పలువురు ఉద్యమకారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ నియామకం తెలంగాణ ఉద్యమ ఆశయాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని వారు ఆకాంక్షించారు.

# స్వాతంత్ర సంబరాల్లో రేగుపల్లి

### సర్పంచ్.విజయకుమారి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**భద్రాద్రి న్యూస్, దుమ్ముగూడెం:**
దుమ్ముగూడెం మండలం రేగుపల్లి గ్రామపంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పూణేశీ విజయకుమారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పూనే విజయకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖాదర్ భాష, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి నినాదాలతో మార్మోగిన ముత్తారం పాఠశాల

### స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిన చిన్నారుల సందడి

### త్యాగమూర్తుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపు

**భద్రాద్రి న్యూస్ -- వెంకటాపురం, ఆగస్టు 15:**





ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలుబాక గ్రామపంచాయతీ పరిధిలో గల ముత్తారం గ్రామ టి.డబ్ల్యూ. ప్రాథమిక పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ సార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశం కోసం వారు చేసిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. దేశభక్తి, క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

వేడుకల్లో విద్యార్థుల దేశభక్తి ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుంజ సూరిబాబు, కాక రమేష్, కుంజ సంతోష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మహిళలు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా ముగించారు.

## వెల్లివిరిసిన దేశభక్తి -పొలాల్లో జాతీయజెండా ను ఆవిష్కరించిన కూలీలు



చంద్రుగొండ భద్రాద్రి న్యూస్ ప్రతినిధి: గ్రామాలలో దేశ భక్తి వెల్లివిరుస్తుంది అనడానికి నిదర్శనంగా కూలీలు వరి పొలంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ భక్తిని చాటుకున్నారు. చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామం కు చెందిన కూలీలు ప్రతి రోజు వరి నాట్లు వేస్తూ ఉంటారు. దీనిలో భాగంగానే వరి నాట్లు వేయడానికి వెళ్లిన కూలీలు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వరి పొలంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసుకుని జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలు ఆలపించి దేశభక్తిని ప్రదర్శించారు. దేశం అంటే కూలీలకు ఉన్న ప్రేమను చూసి పలువురు అభినందిస్తున్నారు..



## సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక జాప్యం వద్దు









### భూసేకరణను వేగవంతం చేసి డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు పూర్తి చేయాలి

### ఈ నెలాఖరులోగా ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసేలా చర్యలు

### వచ్చే ఏడాది జూన్ నాటికి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు

### మారెళ్లపాడు ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలి

### రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**

సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణను వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్ పనులు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం పంపును ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు.

సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని, సేకరించిన భూములను రైతులు వెంటనే సంబంధిత అధికారులకు అప్పగించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. భూములు అప్పగించిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో భూసేకరణకు అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు.

పైప్‌లైన్ ఏర్పాటు చేసిన భూముల్లో పనులు పూర్తయిన అనంతరం రైతులు భూమి పైభాగంలో తిరిగి వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. కొంతమంది రైతుల కారణంగా పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టు పనులు నిలిచిపోకూడదని అన్నారు. ఎక్కువ మంది రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయడం ద్వారా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు అదనంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా కొత్తగా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని, ప్రాజెక్టు ప్రయోజనాలను రైతులకు అందించేందుకు భూసేకరణను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

ఈ నెలాఖరులోగా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై ఒక్కరోజు కూడా జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరిలో ప్రవాహం ఉన్నప్పుడే నీటిని ఎత్తిపోసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే సమయంలో సీతారామ ప్రాజెక్టు నీరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. తుమ్మల చెరువు నిండడం ద్వారా సాగునీటి ప్రయోజనాలతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఏర్పడుతుందన్నారు. బూర్గంపాడు మండలంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి సుభిక్షంగా పంటలు పండించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆగస్టు నుంచే ఆరుతడి పంటలకు నీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, భూసేకరణతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు వివరించారు. భూసేకరణను వేగవంతం చేసేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి రైతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాలని రైతులతో మంత్రి అన్నారు. వందల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు పనులు కొంతమంది రైతుల కారణంగా నిలిచిపోవడం సమంజసం కాదని మంత్రి అన్నారు. కొంతమంది కోసం ఎక్కువ మంది రైతులకు కలిగే ప్రయోజనాలను వదులుకోలేమని స్పష్టం చేశారు. రైతులకు నష్టం కలగకుండా నష్టపరిహారం చెల్లిస్తూ భూసేకరణను పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి సాగునీటిని అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## దేశభక్తిని చాటుతూ గంప రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం సంబరాలు

## 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**భద్రాద్రి న్యూస్ వెంకటాపురం :**
వెంకటాపురం మండల కేంద్రంలోని,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంప రాంబాబు గారు స్వయంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.
ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల లక్ష్మీనారాయణ, గద్దం వివేక్, ఎ=ఖ పురం సర్పంచ్ ఐ. రమ్య, మాజీ సర్పంచ్లు, పూనం శ్రీదేవి, మండల యూత్ నాయకులు, నాని, బట్ట నాగేంద్ర, బట్ట నాగేష్, వార్డు మెంబరు రాకేష్, వేల్పుల రవి, పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

# ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వ పెద్దపీట





**పేదల ఇంట సన్న బియ్యం.. చేతిలో స్మార్ట్ రేషన్ కార్డు.**
**ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం.**
**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**భద్రాద్రి న్యూస్ ములుగు బ్యూరో**
పేదల ఆకలి తీర్చుటకు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.
శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.
గతంలో రేషన్ కార్డుల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.
అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి



వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేదలకు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ వారికి అధికారులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు అందించడంతో పాటు తలసేమియా బాధితులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచి వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, సివిల్ సప్లై అధికారి షా ఫైజల్ హుస్సేని, డి యం కృష్ణవేణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనసుతో ఏసుబాబు... చదువుకు చేయూత

## చదువులో ముందున్న ప్రసన్నకు ప్రోత్సాహం



**భద్రాద్రి న్యూస్, వెంకటాపురం:**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలుబాక జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదివిన విద్యార్థిని ప్రసన్న ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చింది. ఆమె సాధించిన విజయాన్ని గుర్తించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏసుబాబు ప్రసన్నను అభినందించారు.
విద్యార్థిని ప్రసన్న ఉన్నత చదువులు కొనసాగించేందుకు ఏసుబాబు ఆర్థిక సహాయం అందించి తన మంచి మనసును చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల చదువుకు అడ్డంకిగా మారకూడదని, చదువులో ముందుండే విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రసన్న భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల చదువుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రథమ స్థానం సాధించిన ప్రసన్నను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందించిన ఏసుబాబును వారు అభినందించారు. ఇలాంటి ప్రోత్సాహం మరింత మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ గార లాలయ్య, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలుబాకలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

## సర్పంచ్ పూజారి. ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి న్యూస్, వెంకటాపురం:**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలుబాక గ్రామపంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పూజారి పి. ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి పి. ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.
గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పాలకవర్గం ప్రజలతో కలిసి పనిచేస్తుందని సర్పంచ్ తెలిపారు. యువత, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గార్ల లాలయ్య, పంచాయతీ కార్యదర్శి వినోద్, వార్డు సభ్యులు, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, యువకులు, గ్రామ పెద్దలు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అర్హులకే ఉచిత సంక్షేమ ఫలాలు అందాలి

**అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**అర్హత లేని వారు రేషన్ కార్డులను ప్రభుత్వానికి తిరిగి అందించాలి**

**భద్రాద్రి కొత్తగూడెం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది**

**ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలి**

**సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని పేద కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగాలి**

**పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతం**









**భద్రాద్రి కొత్తగూడెం ,ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):–**

అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అర్హులను వదలొద్దని, అనర్హులకు ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించవద్దని సూచించారు. రాష్ట్రంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని, ఆకలి అనే మాట వినిపించకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

శనివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అదనపు వ్యయం చేస్తున్నప్పటికీ నిజమైన పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకే చేరాలని, అర్హత లేని వారు వాటిని పొందకుండా నిజమైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రత కార్డులు కలిగి ఉండి, ప్రస్తుతం అర్హత లేని వారు తమ రేషన్ కార్డులను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా తిరిగి అందించాలని మంత్రి కోరారు. అనర్హులు తమ కార్డులను ప్రభుత్వానికి రిటర్న్ చేయడం ద్వారా ఆ కార్డుల ద్వారా అందే ఆహార భద్రత ప్రయోజనాలు నిజమైన పేద కుటుంబాలకు చేరే అవకాశం కలుగుతుందని అన్నారు. అర్హత లేని వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం వల్ల నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించుకోవడంతో పాటు, పిల్లలను ఉన్నత విద్య చదివించి మంచి ఉద్యోగాలు సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. పేద కుటుంబాలు శాశ్వతంగా అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూనే పిల్లల విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించడం ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదుగుతాయని అన్నారు.

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. వీటి ద్వారా పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు. జిల్లాలో ఏకలవ్య, కస్తూర్బా, గురుకుల పాఠశాలల ద్వారా పేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు . ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి సంపద, పచ్చని అడవులు, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు నిలయంగా ఉందని మంత్రి అన్నారు. జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

కొత్తగూడెం బైపాస్ రోడ్డుకు రూ.420 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించేందుకు కేంద్ర మంత్రిని కలిసి ఫిజిబిలిటీ రావాలని కోరినట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో జిల్లాలో పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు మరో జాతీయ రహదారిని మంజూరు చేయించామని, దీంతో హైదరాబాద్‌కు తక్కువ సమయంలో చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

అదేవిధంగా పాండురంగాపురం నుంచి మల్కాన్‌గిరి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. ఈ రైల్వే లైన్ ద్వారా జిల్లాకు రైల్వే అనుసంధానం మరింత మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని అన్నారు. జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా భూవిజ్ఞానం, ఖనిజ వనరులు, పర్యావరణం తదితర రంగాల్లో ఉన్నత విద్య, పరిశోధనకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి అన్నారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచామని, భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో పనులు చేపట్టేందుకు టెండర్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ఉన్న అన్ని చెరువులు నింపడం ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించగలమన్నారు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాలోని 10 నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. దీని ద్వారా జిల్లాలోని తుమ్మలచెరువు పెదవాగు సింగభూపాలెం ఇంటి చెరువులతోపాటు ఇతర చెరువులు నింపడం ముఖ్యమన్నారు దానికి గాను సీతారామ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణను వేగవంతం చేయాలని దానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు.

కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో పట్టణానికి అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కొత్తగూడెంలో నూతన బస్టాండ్‌కు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని, బైపాస్ రోడ్డు నిర్మాణంతో పాటు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతమని మంత్రి అన్నారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని, ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు . ప్రజాప్రతినిధులు పదవులను ప్రజా సేవకు ఉపయోగించుకోవాలని, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సాగునీరు, రహదారులు, రైల్వే, విద్య, పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటక రంగాల్లో జిల్లాను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా అందుతాయని అన్నారు. లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదవుతుండటంతో అక్రమాలకు, ఒకరి పేరుతో మరొకరు ప్రయోజనాలు పొందే అవకాశాలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరే అవకాశం మరింత మెరుగుపడుతుందని అన్నారు. జిల్లాలోని సింగరేణి రిటైర్డ్ కార్మికులు, అంగన్వాడి,ఆశ కార్యకర్తలు రెండు లక్షల లోపు తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు కూడా ఆహార భద్రత ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రతి అర్హ కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గాల వారీగా కార్డుల పంపిణీ చేపట్టామని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం 3,14,308 లామినేటెడ్ స్మార్ట్ పీడీఎస్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా కొత్తగూడెంలో 86,001, పినపాకలో 76,321, భద్రాచలంలో 41,291, అశ్వారావుపేటలో 65,484, ఇల్లెందులో 45,211 స్మార్ట్ పీడీఎస్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలు మరింత పారదర్శకంగా నమోదవుతాయని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా అందించేందుకు వీలవుతుందని తెలిపారు. ఎల్ నేను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 200300 చెరువులలో గత సంవత్సరంతో పాటు పోలిస్తే 50 శాతం తక్కువ నీటి నిల్వలు ఉన్నాయన్నారు కావున రైతులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి వినియోగంతో పండే ఆరుతడి పంటలను పండించాలని అన్నారు.

అనంతరం మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు నియోజకవర్గాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కొత్తగూడెం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మధ్యాహ్నం శాఖ అధికారి కిషోర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. భారత్మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో రెజొనెన్స్ పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ... మనము ఈ రోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలం. అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలి. అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలి. వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో.. ఆ కలలను మనమందరం సాకారం చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన బాధ్యత అని తెలిపారు.

డైరెక్టర్ శ్రీమతి నీలిమ మాట్లాడుతూ మనం భారతదేశంలో పుట్టడమే ఎంతో గర్వించదగ్గ విషయమని ఇటువంటి పుణ్య భూమిలో పుట్టిన మనం ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో చదువులో రాణించాలని విద్యార్థులను కోరారు. భారతదేశ స్వాతంత్ర సముపార్జన కోసం, స్వేచ్ఛాయుత పాలన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారులకు వివిద అంశాలలో నిర్వహించిన. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానోత్సవం చేసారు.

డైరెక్టర్ శ్రీధర్ గారు మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీ ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు. ప్రతి దేశానికి పరుల పాలన లేదా ఆక్రమణ నుండి విముక్తి లభించిన రోజు, ప్రపంచంలో ఎక్కడున్నా భారతీయులందరూ ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా పండుగలాగా జరుపుకోవాలి అని తెలియజేసారు.

డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార నీలిమ, శ్రీధర్రావు చిన్నారులకు , అధ్యాపక బృందానికి స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు అందించారు.

పలువురు చిన్నారులు దేశంకోసం ప్రాణాలు అర్పించిన వీరుల వేషధారణలో అలరించారు. దేశం మనదే, వందేమాతరం, ఈ జెండా అంటూ సాగిన నృత్యాలు విద్యార్థులను అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. ఈ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు టి.గోపలక్రిష్ణ, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన ఇల్లు... అండగా నిలిచిన మానవత్వం

### మనసున్న మారాజుల సేవకు సలాం





**ములుగు జిల్లా, వెంకటాపురం,ఆగస్టు 15 – భద్రాద్రి న్యూస్:**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ చెన్నం రాజు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా అగ్నికి ఆహుతైంది.

ఫోటోగ్రఫీ వృత్తితో కుటుంబాన్ని పోషించుకుంటున్న రాజు ఇంట్లోని కెమెరాలు, ఇతర విలువైన పరికరాలు అన్నీ కాలి బూడిదయ్యాయి. ఒక్క రాత్రిలోనే సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబ పరిస్థితి చూసి స్థానికులు చలించిపోయారు.

ఈ విషాదకర ఘటన తెలియగానే మనసున్న మారాజులు ముందుకు వచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందించారు.

శ్రీ లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ ఎం. వినోద్ గుప్తా రూ. 8,000 మొహమ్మద్ వలీ హైదర్ రూ. 2,000 మొత్తం రూ. 10,000 నగదును బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘ నాయకులు పాల్గొన్నారు. కష్టంలో చేయూతనిచ్చిన దాతలపై గ్రామస్తులు ప్రశంసల వర్షం కురిపించారు. "మేమున్నాం... ధైర్యంగా ఉండండి" అంటూ బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఆపదలో అండగా నిలిచిన వారి సేవా భావాన్ని అందరూ కొనియాడారు.

## భావి భారతానికి జర్నలిస్టులు మార్గదర్శకులు కావాలి

### స్వేచ్ఛా భారత నిర్మాణంలో పాత్రికేయుల బాధ్యత మరింత కీలకం

### అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య వేడుకలు

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్):**
ఎందరో అమరవీరుల త్యాగాలు, పోరాటాలు, నిరంతర ఉద్యమాల ఫలితంగా దేశానికి లభించిన స్వాతంత్ర్య స్ఫూర్తిని భవితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్లో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం అనేది కేవలం పాలకుల మార్పు కాదని, ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవంతో జీవించే హక్కును అందించిన మహత్తర ప్రజాస్వామ్య విలువ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య భారతాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ ప్రాణవాయువు అని పేర్కొంటూ, సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజల గొంతుకను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం, ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యతలని అన్నారు. ప్రభుత్వం--ప్రజలకు మధ్య వారధిగా, ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా జర్నలిస్టులు తమ పాత్రను మరింత బాధ్యతాయుతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, వివక్ష, పేదలు--బలహీనవర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. అదే సమయంలో వార్తల సేకరణ, ప్రచురణలో వాస్తవ నిర్ధారణ, నిష్పక్షపాత వైఖరి, సామాజిక బాధ్యత, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం అవసరం అని సయ్యద్ ఖదీర్ అన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటంతో పాటు జర్నలిస్టులకు రక్షణ,



వృత్తిపరమైన గౌరవం, సంక్షేమం, సామాజిక భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ప్రస్తుత కాలంలో సమాచార విప్లవం, సోషల్ మీడియా విస్తరణతో జర్నలిజం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. తప్పుడు వార్తలు, నిర్ధారణ లేని సమాచారం, వదంతులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉన్నందున జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిజాన్ని నిర్భయంగా చెప్పడం, వాస్తవాన్ని వక్రీకరించకుండా ప్రజల ముందుంచడం, బలహీనుల పక్షాన నిలవడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ద్వారా జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశం చేయాలని కోరారు.

భావి భారతాన్ని శాస్త్రీయ, ప్రజాస్వామ్య, లౌకిక, సమానత్వ విలువలతో నిర్మించడంలో జర్నలిస్టులు చైతన్య దీపికలుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. యువతలో దేశభక్తి, రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించేలా పాత్రికేయ రంగం మరింత నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు.

జెండా రెపరెపల మధ్య దేశభక్తి నినాదాలతో ప్రెస్ క్లబ్ ప్రాంగణం మార్మోగగా, స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుతూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టిబిజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీఎస్ చక్రవర్తి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, నలుబోలా మధుశ్రీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి మేకపోతుల ఉప్పలయ్య, నగర కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు వీసారపు అంజయ్య, అర్షద్, యూసుఫ్, కొమిరే నాగేశ్వరరావు, శరత్, పవన్ కుమార్, షకీల్, వీరారెడ్డి, కిరణ్, గోపి, తిరుపతిరావు, భవాని, బ్రహ్మం, నాగార్జున తదితర జర్నలిస్టులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు

### – టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపా రావు

### – ఖమ్మం ప్రెస్ క్లబ్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### – జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం





**ఖమ్మం, ఆగస్టు 15( భద్రాద్రిన్యూస్ ):-**
మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపా రావు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఐజేయూ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు మాట్లాడుతూ అనేకమంది వీరులు చేసిన త్యాగ ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందన్నారు. వారి ఆశయాలు మనకు ఆదర్శమని, వారు చూపిన బాటలో అందరూ నడవాలని సూచించారు. ప్రజల పక్షాన జర్నలిస్టులు నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ పని చేస్తుందన్నారు. అనంతరం యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, సీనియర్ నాయకులు మోహిద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఏలూరి వేణు, పిన్ని సత్యనారాయణ, శివాజీ, రమేష్, జి.నాగేశ్వరరావు, జి.రామారావు, నాగేశ్వరరావు, ఇంద్రసేన, సురేష్, ప్రెస్ క్లబ్ నాయకులు క్రాంతి కుమార్, పిచ్చయ్య, నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం టీజేఏ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**




తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిజేఏ అధ్యక్షులు జి. నాగస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత ప్రజాస్వామ్య విలువలు స్వేచ్ఛా స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ స్టేట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ భుక్యా ఉపేందర్ జిల్లా అధ్యక్షులు జి . నాగస్వామి జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ ఖాసీం జిల్లా నాయకులు మహమ్మద్ రాసీద్ వాసం రాజేంద్ర ప్రసాద్ మద్దెల చిన్ని రవికిరణ్ మహమ్మద్ పహాద్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ జీవులం

### టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

**ఖమ్మం ప్రెస్ క్లబ్ అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 15(భద్రాద్రిన్యూస్ ):-**




దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు బావితరాలకు మార్గదర్శకమని అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి, ఉపాధ్యక్షులు పానకాలరావు,రేపాక యాదగిరి, మూల జీవన్ రెడ్డి, నాయకులు తిరుపతిరావు,ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పులి శ్రీను, రోసి రెడ్డి, నాగ శేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా, కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి, మంద వెంకటేశ్వర్లు, లింగయ్య, పెంటి వెంకటేశ్వర్లు,రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, రాంబాబు, సాంబశివరావు, రమేష్, బోడ పట్ల సతీష్, బిక్షం, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## హార్వెస్ట్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**






80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హార్వెస్ట్ పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి క్వెస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ ఉ కరస్పాండెంట్ రవిమారుత్ ముఖ్యఅతిధిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి , వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వర రావు , ప్రైమరీ హెచ్.ఎమ్. మానస , అకడమిక్ ఇంచార్జెస్ ఉమామహేశ్వర రావు , నాగరాజు , జాకీర్ , శ్యామలగారు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్.సి.సి క్యాడెట్స్ జాతీయ జెండాకు అభివారం చేయడం ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.రవి మారుత్ మాట్లాడుతూ నేటికి మనం స్వాతంత్ర్యాన్ని సాధించి 79సం..పూర్తిచేసుకొని 80లోకి అడుగిడుతున్నాం. ప్రపంచంలో అతిపెద్దదైన ప్రజాస్వామ్య దేశంగా కొనియాడుతూ, ఉన్నత పథంవైపు పయనిస్తున్నాప్పటికీ, మరోవైపు కులము, మతము, ప్రాంతము, వర్గము, ఆర్థిక స్థితిగతుల ప్రాబల్యం దేశాభివృద్ధికి అవరోధంగా మారుతుంది అనే విషయాన్ని గుర్తించాలని, ఈ దేశంలో ధనవంతుడు మరింత ధనవంతుడుగా, పేదవాడు మరింత పేదవాడుగా మారుతున్నారు. భారత దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవలసిన అవసరం నేడు ఉందని, ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నో మార్పులు, ఒడుదొడుకులను ఎదుర్కొంటూ ముందుకు పోతున్నప్పటికీ ఇంకా మరెన్నో కొత్త సవాళ్ళు మనముందు నేడు ఆవిష్కృతమవుతూనే ఉన్నాయి. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశప్రజలు స్వేచ్ఛావాయువుల్ని పీల్చడానికి పటిష్టమైన మన భారత రాజ్యాంగం ద్వారా ప్రతీఒక్కరికి హక్కులను, బాధ్యతలను అందించడం జరిగిందని, రేపటి పౌరులైన ఈనాటి బాలలు మన సమాజంలో జరుగుతున్న పరిణామాలను, అసమానతలను గమనించాలని ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి ముందుగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. స్వాతంత్ర్యం అనేది కేవలం హక్కులను అనుభవించడం మాత్రమే కాకుండా, దేశం పట్ల బాధ్యతను గుర్తించడం కూడా అని అన్నారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యలోనూ, వ్యక్తిత్వ వికాసంలోనూ, సామాజిక సేవలోనూ ఉత్తమంగా రాణించాలని సూచించారు. ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి తన వంతు సహకారం అందించినప్పుడే నిజమైన అర్థంలో వికసిత్ భారత్ సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించి బహుమతులను, సర్టిఫికెట్లను ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను, గీతాలాపనలను చేశారు.

## రేజోనేన్స్ శ్రీనివాస నగర్ స్కూల్ లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**



ఖమ్మం శ్రీనివాస నగర్ లో గల పాఠశాలలో చాలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ , నీలిమ మాట్లాడుతూ విద్యార్థులకు 80 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 100 ఏళ్ళ పాటు పోరాడిన మహాత్మా గాంధీ, సుభాస్ చంద్రబోస్, భగత్ సింగ్, లాలాలజపతి రాయ్, మంగళ పాండే వంటి ఎంతో మంది స్వతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారికి నివాళులు అర్పించి. ఈ రోజు మనముపీల్చే స్వేచ్ఛ వాయువుల వెనుక ఎంతో మంది ప్రాణత్యాగం ఉందని గుర్తుచేశారు.ప్రపంచం నిద్రపోతున్న వేల భారతదేశానికి కొత్త జీవితం వచ్చిందని. స్వేచ, సమానత్వం కోసం పోరాడిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకోవాలని విద్యార్థులకు తెలియజేసారుమనమందరము బాధ్యతయుతమైన పౌరులుగా ఎదగాలని మనదేశం ప గొప్ప బాధ్యతలను నెరవేర్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులందరూ నృత్య ప్రదర్శనతో పాల్గొని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు

## 'సర్వజ్ఞ' కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15( భద్రాద్రిన్యూస్ ):-**



సర్వజ్ఞ కళాశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం కాలేజీ చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత. నాణ్యమైన విద్య, నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా వినూత్న ఆలోచనలు క్రమశిక్షణతోనే నిజమైన దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. రేపటి భారత భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉంది. మన కళాశాల విద్యార్థులు చదువుతో పాటు సమాజ శ్రేయస్సు కోసం, దేశాభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలి.

అనంతరం అకాడమిక్ డీన్ గాంధే జనార్దన్ మాట్లాడుతూ అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ. వారి ఆశయాలను కాపాడుకోవడం ప్రతీ పౌరుడి బాధ్యత, పరిశోధనల వైపు దృష్టి సారించాలి. క్రమశిక్షణ, నిరంతర శ్రమ, సామాజిక బాధ్యత కలిగి ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలరు. మన కళాశాల విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో రానిస్తూనే, మన దేశ పురోగతికి భాగస్వాములు కావాలన్నారు."

ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాకు వందనం చేస్తూ "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" మరియు "జై హింద్" అంటూ చేసిన నినాదాలు కళాశాల ప్రాంగణంలో దేశభక్తి ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏడజర్లపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ అట్టం మమత.. విద్యార్థి ప్రతిభకు రూ.500 ప్రోత్సాహకం**

**వాజేడు, ఆగస్టు 15: భద్రాద్రి న్యూస్**



ఏడుజర్లపల్లి గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అట్టం మమత జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను నేటి తరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచ్ అట్టం మమత సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముత్తారం పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి జాడి నవదీప్ను సర్పంచ్ అట్టం మమత అభినందించారు. విద్యార్థి ప్రతిభను ప్రోత్సహిస్తూ రూ.500 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. విద్యార్థుల్లో పోటీతత్వం, చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ. నరిన్ కుమార్. మాజీ ఎంపిటిసి మంచెర్ల నరసింహారావు. నాంపల్లి సత్తిబాబు. అంగన్వాడి టీచర్ కృష్ణవేణి. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వాసం అది రావు. పంచాయతీ సిబ్బంది ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బొమ్మ విద్యా సంస్థలలో ఘనంగా స్వాతంత్రదినోత్స వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**

స్థానిక బొమ్మ కళాశాలలో స్వాతంత్రదినోత్సా వేడుకలు ఘనముగా జరిపినారు ఈ సందర్భముగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ ఉదారు మాధవి , బొమ్మ సుజాత పాల్గొన్నారు. మాధవి జాతీయ జండా ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ ఫార్మసీ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భాస్కర్ , హోడ్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**



ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఖమ్మంలో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ కదారి రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు గౌరవ వందనం సమర్పించారు. జాతీయ గీతం ఆలపించిన సమయంలో పాఠశాల ప్రాంగణం దేశభక్తి భావోద్వేగాలతో మార్మోగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కదారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశ నిర్మాణంలో వారు పోషించిన పాత్రను విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు. స్వేచ్ఛ అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని, దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను అలవరచుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు. చిన్నారుల స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు, ప్రసంగాలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల డైరెక్టర్ పన్నీరు వినీత మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చిరస్మరణీయంగా నిలిపారు.

## సెడార్ వ్యాలీ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**



నగరంలోని సెడారా వ్యాలీ స్కూల్ నందు శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ & కరస్పాండెంట్ రవిమారుత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు. డైరెక్టర్స్ ఆర్. పార్వతీ రెడ్డి , అకడమిక్ డైరెక్టర్ ఉదయ శ్రీ , పాఠశాల ప్రిన్సిపల్ పరమేశ్వరన్ మురళి పాల్గొన్నారు.

కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ నేటికి మనం స్వాతంత్ర్యాన్ని సాధించి 79సం॥ పూర్తిచేసుకొని 80లోకి అడుగిడుతున్నాం. ప్రపంచంలో అతిపెద్దదైన ప్రజాస్వామ్య దేశంగా కొనియాడుతూ, ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నో మార్పులు, ఒడుదొడుకులను ఎదుర్కొంటూ ముందుకు పోతున్నప్పటికీ ఇంకా మరెన్నో కొత్త సవాళ్ళు మనముందు నేడు ఆవిష్కృతమవుతూనే ఉన్నాయి. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశప్రజలు స్వేచ్ఛావాయువుల్ని పీల్చడానికి మన భారత రాజ్యాంగం ద్వారా ప్రతీఒక్కరికి హక్కులను, బాధ్యతలను అందించడం జరిగిందని, రేపటి పౌరులైన ఈనాటి బాలలు మన సమాజంలో జరుగుతున్న పరిణామాలను, అసమానతలను గమనించాలని ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అనంతరం డైరెక్టర్స్ పార్వతీరెడ్డిగారు, ఉదయశ్రీ ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ సంవత్సరం వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైనదని సమయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమశిక్షణతో కూడిన నడవడిక ఎంతో ఉన్నతికి చేరుస్తుందని తెలియజేస్తూ, కేవలం చదువు మాత్రమే కాకుండా శారీరక ధారుఢ్యానికి వివిధ క్రీడలను నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి హార్వెస్ట్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవాలను ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను, గీతాలాపనలను చేశారు.

## రాజ్‌భవన్‌లో స్వాతంత్ర్య వేడుకలకు అరుదైన ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్):**




జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం తిరుమల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డికి, తెలంగాణ రాజ్‌భవన్ ( లోక భవన్) నుంచి అరుదైన గౌరవం లభించింది. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, జానకి శుక్లా నిర్వహిస్తున్న ప్రత్యేక ఎట్ హోమ్ కార్యక్రమానికి పెసర ప్రభాకర్ రెడ్డిని ఆహ్వానించారు.

గవర్నర్ దంపతుల ఆహ్వానంతో ఆగస్టు 15న సాయంత్రం రాజ్‌భవన్ లాన్స్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఆయనకు దక్కింది. గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయిలో విద్యార్థులకు గుర్తింపు తీసుకురావడంలో పెసర ప్రభాకర్ రెడ్డి చేస్తున్న కృషికి ఈ ఆహ్వానం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్న పెసర ప్రభాకర్ రెడ్డికు రాజ్‌భవన్ నుంచి నేరుగా ఆహ్వానం అందడం పట్ల ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది మరియు తిరుమల పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జిల్లా లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో విద్యా రంగానికి, ముఖ్యంగా విద్యార్థుల ఆవిష్కరణలకు ఆయన చేస్తున్న సేవలకు ఇది సముచితమైన గుర్తింపని వారు అభినందించారు. పెసర ప్రభాకర్ రెడ్డి ప్రస్తుతం ఖమ్మం జిల్లా విద్యాశాఖలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారిగా కూడా వారి సేవలను అందిస్తున్నారు "ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం అందుకోవడం ఎంతో గర్వంగా ఉంది. ఈ గౌరవం నా ఒక్కరిదే కాదునా విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, పాఠశాల, తల్లిదండ్రులు మరియు తిరుమలాయపాలెం గ్రామ ప్రజలందరిదీ" అని పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):-**



స్థానిక స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు , కొండా కృష్ణవేణి విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను పూలమాలలతో సత్కరించి గౌరవ వందనం చేసి వారిని స్మరించుకుంటూ తదనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ 1947 ఆగస్టు 15కు ముందు బ్రిటిష్ నిరంకుశ పాలనలో భారతావని పేదరికం, అవిద్యతో అభివృద్ధి లేకుండా అణిచివేయబడింది. నాటి భారత స్వాతంత్ర్య సమరయోధుల అలుపెరగని పోరాటం వారి త్యాగాల వలన సిద్ధించిన స్వతంత్ర భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా ఎదగడానికి అందరం కృషి చేయాలంటూ ధైర్యం, ఐక్యత, నాయకత్వం, త్యాగం, సమగ్రత, అహింస, అంకితభావం, గౌరవం, కృతజ్ఞత వంటి అంశాలను విద్యార్థులు అలవర్చుకొని దేశాభివృద్ధికి పాటుపడాలంటూ వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి తోడ్పడేలా ఎదగాలంటూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను ఫౌండేషన్ టెక్నికల్ విద్యతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ మీ తల్లిదండ్రుల కలలను మీ లక్ష్యాలను సాధించడానికి అద్భుతమైన ప్రణాళికలతో బోధన చేస్తూ మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తామని చెబుతూ అందరికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, స్వతంత్ర భారతంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, మేధావులుగా రెజొనెన్స్ స్కూల్, శ్రీనగర్ తీర్చిదిద్దుతున్నందుకు గర్వంగా ఉందని తెలియజేస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అందరికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణలో విచ్చేసి నాటి ఉద్యమ స్ఫూర్తిని రగిలించి ఎంతో బావోద్వేగాన్ని కలిగించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగాణం విద్యార్థుల హర్షధ్వానాలతో మారు మ్రోగింది. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించి వారిని మరింత ప్రోత్సహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

## త్రివేణిలో త్రివర్ణ శోభ

### -జాతీయ స్ఫూర్తితో మురిసిన పాఠశాల ప్రాంగణం

**ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్):-**



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివేణి స్కూల్స్, ఖమ్మం శాఖలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. కె. ధనమూర్తి, ఎం.డి., పల్మనాలజిస్ట్, కొప్పు చెస్ట్ హాస్పిటల్ పాల్గొని, పాఠశాల ప్రిన్సిపాల్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలతో తమ దేశభక్తిని చాటుకున్నారు. 'చక్ దే ఇండియా', 'ఇండియా వాలే', 'ఫిర్ భీ దిల్ హై హిందుస్తానీ', 'వందే మాతరం' వంటి దేశభక్తి గీతాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు భారతమాత, ఛత్రపతి శివాజీ, జవహర్‌లాల్ నెహ్రూ తదితర జాతీయ నాయకుల వేషధారణతో పాటు ఆర్మీ అధికారుల దుస్తుల్లో దర్శనమిచ్చి దేశభక్తి స్ఫూర్తిని చాటారు. వారి హావభావాలు, ఆత్మవిశ్వాసం, ర్యాంప్ వాక్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం మిఠాయిల పంపిణీ చేపట్టారు. ఉపాధ్యాయులు కవితలు, దేశభక్తి గీతాలతో అలరించారు. ముఖ్య అతిథి డా. కె. ధనమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఆరోగ్యవంతమైన యువత అవసరమని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ శారీరక వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, పరిశుభ్రత పాటించడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. గెస్ట్ ఆఫ్ ఆనర్ శ్రీ అప్పారావు విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, 80వ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమైన సందర్భమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ, ఐక్యత, దేశసేవతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమాలతో వేడుకలు వైభవంగా కొనసాగాయి.

# ముఖ్యమంత్రి పర్యటనకు ములుగు సర్వాంగ సుందరం







**ముస్తాబైన మేడారం.. మెరిసిపోతున్న పైలాన్, నూతన కలెక్టరేట్**

**రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు నుంచి శ్రీకారం**

**రూ.868 కోట్ల అభివృద్ధి పనులకు పైలాన్.. రూ.63.50 కోట్ల నూతన కలెక్టరేట్ ప్రారంభం**

**ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**భద్రాద్రి న్యూస్ ములుగు**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మేడారం నుంచి ములుగు వరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న మేడారం, ములుగు ప్రాంతాల్లో జరుగుతున్న తుది ఏర్పాట్లను శనివారం మంత్రి సీతక్క,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి పరిశీలించారు.ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్, గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పైలాన్, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అభివృద్ధి పనుల పైలాన్ ప్రాంతాలను, మేడారం వనదేవతల ప్రాంగణం, హెలిప్యాడ్, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గాలు, చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ ప్రాంతం, ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

## మేడారంలో ప్రత్యేక ఏర్పాట్లు

ముఖ్యమంత్రి మేడారం చేరుకునే హెలిప్యాడ్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు హెలిప్యాడ్ నుంచి సమ్మక్క--సారలమ్మ వనదేవతల ప్రాంగణం వరకు రహదారులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజలు, మొక్కులు సమర్పించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులతో సమన్వయం చేసుకొని ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు.

వనదేవతల ప్రాంగణంలో బారికేడింగ్, క్యూలైన్లు, వీఐపీ, వీవీఐపీ ఏర్పాట్లు, భద్రతా సిబ్బంది నియామకం, అత్యవసర మార్గాలు, విద్యుత్, తాగునీటి సదుపాయాలను సిద్ధం చేశారు. ప్రాంగణంలో మిగిలిన నిర్మాణ వ్యర్థాలు, గ్రానైట్ రాళ్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ల్యాండ్ స్కేపింగ్, మొక్కలు, పూలతో సుందరీకరణ పనులు చేపట్టి వనదేవతల ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేశారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కూర్చునే సదుపాయం, తాగునీరు, వైద్య సహాయం తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు వేదిక

రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్యమంత్రి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు.

రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ భారీ కార్యక్రమానికి గుర్తుగా ములుగు గట్టమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ పైలాన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పైలాన్ పరిసరాల్లో పారిశుధ్యం, విద్యుత్, అలంకరణ, భద్రత, వీఐపీ రాకపోకలు, పార్కింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 2,145 రహదారులను 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసే కార్యక్రమానికి ఈ పైలాన్ ప్రతీకగా నిలవనుందని పేర్కొన్నారు. ములుగు నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం రాష్ట్ర గ్రామీణ రవాణా వ్యవస్థకు మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు.

రూ.63.50 కోట్లతో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ములుగు జిల్లా ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలను ఒకేచోట అందించే లక్ష్యంతో రూ.63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు.

నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, స్టేట్ ఛాంబర్, వివిధ శాఖల కార్యాలయాలు, విద్యుత్, జనరేటర్ సదుపాయం, తాగునీరు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో పారిశుధ్యం, సుందరీకరణ, ల్యాండ్ స్కేపింగ్, విద్యుత్ దీపాల అలంకరణతో పాటు ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయడంతో నూతన కలెక్టరేట్ కార్యాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

నూతన కలెక్టరేట్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రాకపోకలకు ప్రత్యేక మార్గాలు, వీఐపీ వాహనాల పార్కింగ్, ప్రజలు, అధికారులు కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు, బారికేడింగ్, పోలీస్ బందోబస్తు, అగ్నిమాపక, వైద్య బృందాలు, అంబులెన్స్ తదితర అత్యవసర సేవలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారు.

అదేవిధంగా జిల్లాలో చేపట్టిన రూ.868 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను సూచించే నూతన కలెక్టరేట్ పైలాన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో పైలాన్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. పైలాన్ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

## డిగ్రీ కళాశాల హెలిప్యాడ్ సిద్ధం

మేడారం పర్యటన అనంతరం ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకోనున్న నేపథ్యంలో హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్, వైద్య బృందాలు, వీఐపీ వాహనాలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. హెలిప్యాడ్ నుంచి గట్టమ్మ పైలాన్, నూతన కలెక్టరేట్ వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ప్రతి అధికారి తమకు అప్పగించిన బాధ్యతపై పూర్తి అవగాహనతో ఉండాలని, చివరి నిమిషంలో ఏ సమస్య తలెత్తినా సమయస్ఫూర్తితో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎక్కడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ వ్యవస్థలు సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలకు ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు.

## ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

నిర్ణీత పర్యటన షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు మేడారం చేరుకుంటారు. అక్కడి నుంచి సమ్మక్క--సారలమ్మ వనదేవతల ఆలయానికి చేరుకొని మధ్యాహ్నం 1.40 గంటల నుంచి 1.50 గంటల వరకు వనదేవతలను దర్శించుకుంటారు.

అనంతరం వనదేవతల ప్రాంగణం వేదికగా చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు.

మేడారం కార్యక్రమాల అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి గట్టమ్మ ఆలయ సమీపంలో రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి గుర్తుగా ఏర్పాటు చేసిన పైలాన్ వద్దకు చేరుకొని మధ్యాహ్నం 2.30 గంటలకు పైలాన్‌ను ఆవిష్కరిస్తారు.

అనంతరం మధ్యాహ్నం 2.40 గంటలకు రూ.868 కోట్ల అభివృద్ధి పనులను సూచించే పైలాన్‌ను ప్రారంభించి, రూ.63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారు. కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్ నుంచి హనుమకొండ జిల్లా పరకాల పర్యటనకు బయలుదేరుతారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి మేడారం నుంచి ములుగు వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అధికారులు, పోలీస్ శాఖ, వివిధ విభాగాల సిబ్బంది సమన్వయంతో పర్యటనను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి సీతక్క తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, ఏటూరు నాగారం ఎఎస్పీ మనన్ భట్,అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి,స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.